

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
www.navatelangana.com

కారు గుర్తుకే ఓటెయ్యండి

- కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గంగారాం సంచలన ప్రకటన
- లక్ష్మీకాంతారావు ఎస్సీ కాదు.. మున్నూరుకాపు
- డబ్బులు ఇస్తే టికెట్ ఇవ్వడం సమంజసం కాదు
- కాంగ్రెస్‌పై ఫైర్

8లో...



నమో నారసింహా..

భీంగల్‌లో కన్నుల పండువగా
రథోత్సవం
పెద్దఎత్తున తరలివచ్చిన సందర్శకులు



కామారెడ్డిలో కేసీఆర్ పోటీ భూములు గుంజుకునేందుకే..

- ధరణితో తన చుట్టాలకు భూములు పంచేందుకు పన్నాగం
- బహిరంగ సభలో రాహుల్‌గాంధీ



అభివాదం చేస్తున్న రాహుల్‌గాంధీ, కర్నాటక డిప్యూటీ సీఎం డికే శివకుమార్, షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డిలో ఉన్న భూములను గుంజుకునేందుకే కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అన్నారు. ధరణి వెబ్‌సైట్ ప్రవేశ పెట్టిన కేసీఆర్ తన చుట్టాలకు, మిత్రులకు భూములు దోచి పెట్టడానికి కామారెడ్డికి వస్తున్నాడని అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాలేజీ మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలు ఆలోచించాలన్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రాగానే ధరణి నుంచి వెబ్‌సైట్ ద్వారా భూములు దోచుకోవడానికి రంగం సిద్ధం చేసినట్టు తెలిపారు. రైతుల భూములు లాక్కుని బతుకులను బజార్ పాలు చేస్తాడని గుర్తు చేశారు. నిరోద్యోగులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకుని నిరుద్యోగ యువతతో ఆటలడుతున్నాడని అన్నారు. పేపర్లు లీక్ చేసి దొరల పిల్లలకు ఉద్యోగాలు వచ్చేల చేశారని ఆరోపించారు. కుటుంబ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్టు చెప్పిన రాహుల్‌గాంధీ.. కేసీఆర్ కోట్లాది రూపాయలు దోచుకొని తమ జేబులు నింపుకున్నారని అన్నారు. రీడిజైన్ పేరిట కోట్లు దండుకున్నారని అన్నారు. రేషన్ కార్డులు ప్రజలకు ఇవ్వక రిసైక్లింగ్ బియ్యన్ని దోచుకున్నాడని అన్నారు. పేదలకు రేషన్ అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే 9 రకాల వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు.

మూగబోనున్న మైక్‌లు

- రేపటి సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెర
- పెద్దఎత్తున ప్రలోభాలకు ప్రణాళిక
- ఏర్పాట్లల్లో నిమగ్నమైన పలువురు అభ్యర్థులు
- 48 గంటలు కీలకం : అధికారులతో కలెక్టర్లు

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఎన్నికల ప్రచారానికి ముగింపు దశ వచ్చింది. నెల రోజులుగా మైకులతో, సౌండ్ బాక్సులతో ఊదరగొట్టిన ప్రచారానికి.. రేపటి సాయంత్రానికి తెరపడనుంది. మంగళవారం సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచార గడువు ముగియనుంది. దీంతో మైక్‌లు, సౌండ్‌బాక్సులు మూగబోనున్నాయి. 30వ తేదీనా పోలింగ్ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కంటే ముందు ఎన్నికల ప్రచారం ముగించాల్సి ఉంది. దీంతో ప్రచారానికి ముగింపు పలకనుండగా.. ప్రలోభాలు మొదలు పెట్టే అవకాశం ఉంది.


ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాల్లో దాదాపు గత నెల రోజులుగా ఆయా పార్టీల అభ్యర్థులు పెద్దఎత్తున ప్రచారం చేపట్టారు. కొన్ని చోట్ల అభ్యర్థుల ఖరారు ఆలస్యంగా అయినా.. పార్టీ పరంగా ప్రచారాలు కొనసాగాయి. అయితే రేపటి (మంగళవారం) సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెరపడనుంది. మైకులు, సౌండ్‌బాక్సులు మూగబోనున్నాయి.

మిగతా 2లో...



దళితఓటర్ల చూపు ఎటు..?

- బీజేపీ ఎస్సీ వర్గీకరణ చేస్తామంటూనే మరోవైపు దాడులు
- దళితబంధు అందకపోవడంతో బీఆర్ఎస్‌పై తీవ్ర వ్యతిరేకత



నవతెలంగాణ-బోధన్

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఆయా పార్టీలు కుల సంఘాల ఓట్లు రాబట్టుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. పార్టీ అధినేతల హామీలతో క్షేత్రస్థాయిలో అభ్యర్థులకు ఆయా కుల సంఘాల ఓట్లు ప్రభావం చూపనున్నాయి. దాంతో ఈసారి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో దళిత ఓట్లు కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికలలో దళిత సామాజిక వర్గాల ఓట్లకై వారికి హామీలిస్తున్న బిజెపి పార్టీకేనా లేక బీఆర్ఎస్ పార్టీకా లేక కాంగ్రెస్ కా అన్న సందిగ్ధం నెలకొంది.

రాజ్యాంగంతోనే హక్కులు, బాధ్యతలు

- లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నెలకొల్పుటకు పునరంకితమవుదాం
- రాజ్యాంగ దినోత్సవంలో ఇరు జిల్లాల కలెక్టర్లు



నిజామాబాద్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి/నిజామాబాద్‌సిటీ

భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరు చదివి రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు. భారత దేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నెలకొల్పుటకు పునరంకితమవుతామని అధికారులు సిబ్బందితో భారత సంవిధాన ప్రతిజ్ఞ చేయించారు.

మిగతా 2లో...

బీఆర్ఎస్‌కు 70-80 సీట్లు ఖాయం

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి

నవతెలంగాణ-సదాశివనగర్

ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 70 నుండి 80 సీట్లు ఖాయమని రాష్ట్ర మార్కెట్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ కు మంచి ఆదరణ ఉందని ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈసారి విలక్షణమైన ఎలక్షన్లు జరుగుతున్నాయని, కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలు తొందరపాటు నిర్ణయాలు తీసుకొని ప్రతిపక్షాల బూటకపు మాటలకు మోసపోవద్దని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా మంచి ఆలోచన చేసి ఓట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాలని కోరారు.

కౌంటింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆదివారం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ జరిపారు. నిజామాబాద్ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలైన ఓట్లను డిసెంబర్ 3వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా, బాలుర పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్కించనున్నారు. ఈ మేరకు కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం ఖరారు చేశారు.

ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ ద్వారా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని ఓట్లను రౌండ్ల వారీగా లెక్కించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ మొత్తం 412 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించామని వివరించారు. వీరిలో 143మంది సూపర్వైజర్లు, 143 మంది అసిస్టెంట్ సూపర్వైజర్లు, 126 మంది మైక్రో అబ్జర్వర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, సీపీఓ బాబూరావు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

నవతెలంగాణ-బిచ్కుంద



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామానికి చెందిన మచ్కూర్ షాదుల్ (19) శనివారం సాయంత్రం గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువు దెగ్గరలోని కుచ్చ ప్రాంతానికి కట్టెలు తీసుకురావడానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో తండ్రి కాజామియా ఆదివారం ఉదయం కట్టెలు తేవడానికి వెళ్లిన ప్రాంతంలో వెతకగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గమనించిన ఆయన గ్రామ పెద్దలకు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ మురళి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి తండ్రి కాజామియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దళిత ఓటర్ల చూపు ఎటు..?

నవతెలంగాణ-బోధన్

హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరై ఎస్సీ, ఎస్సీ ఉప కులాల చిరకాల కోరిక అయినా ఎస్సీ వర్గీకరణ చేయడానికి తక్షణమే కార్యాచరణ కమిటీ వేసి మీ కల నెరవేరుస్తామని వేదికపైనే మోడి హామీ ఇచ్చిన విషయం విధితమే. దాంతో మాదిగ, మాదిగ ఉపకు లాల ఓట్లు బిజెపికి వేసి గెలిపించాలని మందకృష్ణ మాదిగ సర్కులర్ జారీ చేశారు.

కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై జరుగుతున్న దాడులతో దళిత సమాజిక వర్గాల ప్రజలు ఆ పార్టీకి వ్యతిరేకంగానే ఉన్నారు. ఎస్సీ వర్గీకరణ కార్యాచరణకు హామీ ఇచ్చినా.. వర్గీకరణ చేస్తారా లేక ఎన్నికల జిమ్మిక్కా అంటు దళితులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్‌కు దళిత బంధు గండమే..

దళితులను లక్ష అధికారులు చేస్తామంటున్న కేసీఆర్ ప్రభుత్వం హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా కేసీఆర్ దళిత బంధు పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేసి వారికి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తానంటూ అమలోకి తెచ్చారు. తొలివడతలో హుజురాబాద్‌లో అమలుచేసిన, రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేసి గ్రామానికి ఒకటి లేదా రెండు దళిత కుటుంబాలకు ఈ పథకం అందించారు. లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందడంతో మిగిలిన దళిత ప్రజలు తమకెందుకు ఈ పథకం ద్వారా సహాయం చేయడం లేదని ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల ముందు మూడో విడతలో భాగంగా నియోజకవర్గానికి 1100 దళిత బంధు యూనిట్లు మంజూరి చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు.

దాంతో క్షేత్ర స్థాయిలో దళితులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎన్నికల సందర్భంగ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారి అనుచరులకు ఇప్పించే ప్రయత్నాలు చేశారు. కాని ఎన్నికల కోడ్ రావడంతో ఆ పథకం నిలిచిపోయింది. దానిని సాకుగా చూపించి నాయకులు దళితుల ఓట్లు దండుకునే పనిలో బిజీ అయ్యారు. ఇలా దళితబంధు పథకంతో దళిత కుటుం బాల్లో చిచ్చురేపిన కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సందేహంగా మారింది. అలాగే ఎస్సీ వర్గీకరణ చేయ డానికి కృషి చేయాలని గతంలో సీఎం కేసీఆర్ ను మందకృష్ణ మాదిగ నిలదీయడంతో మందకృష్ణ మాదిను కేసీఆర్ అణిచివేసి జైలుపాలు చేశారు. దాంతో దళితుల మద్దతు బీఆర్ఎస్ పార్టీకి అందని ద్రాక్షలా మారే అవకాశం ఉంది.

నియోజకవర్గంలో 40 వేల దళిత ఓటర్లు

బోధన్ నియోజకవర్గంలో 40 వేలకు పైగా దళితుల ఓట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ దళితుల ఓట్లు రాబట్టుకోడానికి రాజకీయ పార్టీలు వారికి మాయ మాటలు చెప్పి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. బోధన్ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే షకీల్ ఆమేర్, ఇచ్చిన మాట తప్పడంతో బీఆర్ఎస్ పార్టీకి మరింత నష్టం జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో అంబేద్కర్ సిద్ధాంతాలతో వచ్చిన బహుజన్ సమాజ్ పార్టీ కొంత వరకు దళితుల ఓట్లు రాబట్టుకునే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి దళిత కుటుంబాలకు ఎంతో కొంత ప్రయోజనం చేకూరడంతో నేటి ప్రభుత్వ పాలనపై విసుగు చెందిన ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీంతో ఈ ఎన్నికల్లో దళితుల ఓట్లు ఎవరి గెలుపునకు కారణమౌతాయోనని బోధన్‌లో చర్చ కొనసాగుతుంది.

మూగబోనున్న మైక్‌లు

-మొదటిపేజీ తరువాయి

ప్రలోభాలకు ప్రణాళికలు

ఇన్ని రోజులుగా ప్రచారం ఎంత చేసినా.. పోలింగ్ కంటే ముందు రెండు రోజులు చాలా కీలకం. ఈ సమయంలోనే పెద్దఎత్తున ప్రలోభాలకు పలువురు తెరలేపే అవకాశం ఉంది. రెండు రోజుల పాటు నగదుతో పాటు మద్యం పెద్దఎత్తున పంపిణీకి సర్వం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. గుట్టుగా పంపిణీ చేయనున్నారు. చీరలు, గిఫ్టుబాక్సులతో పాటు ఊర్లల్లో మద్యం, మాంసం పంపిణీకి ఇప్పటికే ఏర్పాట్లు జరిగినట్టు సమాచారం.

48 గంటలు కీలకం : కలెక్టర్ జితేశ్ వి పాటిల్

భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ననుసరించి పోలింగ్ రోజు ముందు 48 గంటల నిశ్శబ్ద కాలం (సైలెన్స్ పీరియడ్) అత్యంత కీలకమని, అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. ఎన్నికల సంఘం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్ (ఎస్ఓపి)లో పేర్కొన్న విధంగా పోలింగ్‌కు 72 గంటలు, 48 గంటల ముందు పాటించవలసిన నిబంధనలను తు.చ. తప్పకుండ పాటించాలన్నారు. 30వ సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగియనుండగా, అంతకు ముందు 48 గంటల నుంచి ఎన్నిక ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. అక్రమ మద్యం తయారీపై ఆబ్కారీ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని, స్వాధీనపరచుకున్న అక్రమ మద్యం వివరాలను ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలపాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీప ప్రాంతాలలో ఎటువంటి ప్రచారం చేయరాదని సూచించారు. ఎవరైనా ఆయుధాలు ధరించి వాహనాలలో సంచరించు వారిపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర నియోజకవర్గాలవారు వెళ్లిపోవాల్సి ఉంటుందన్నారు. అవసరమైన ప్రాంతాలలో హోటళ్లలాడ్జింగులు, రెస్ట్ హౌసులు, గెస్ట్ హౌసులు, బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఫంక్షన్ హాళ్లు, ధార్మిక సంస్థలు తదితర ప్రాంతాలలో ఇతర నియోజకవర్గ ప్రాంతాల వారిని గుర్తించి పంపించాలని అధికారులను కోరారు అదే విధంగా జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను మరింత పటిష్టం చేసి తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు.

30న వేతనంతో కూడిన సెలవు

- ఓటర్లందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర శాసన సభకు ఈ నెల 30 న జరగనున్న పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 30 న గురువారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన కార్మిక సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. కాగా పోలింగ్ కేంద్రాలుగా, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలుగా ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఉపయోగిస్తున్న విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు ఈనెల 29న సెలవు దినంగా ప్రకటించామని అన్నారు. అయితే 29, 30 తేదీలలో ట్రెజరీ కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.

రాజ్యాంగంతోనే హక్కులు, బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి పూర్వం వివిధ రాజుల కాలంలో ఒక్కో చట్టం ఉండేదని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రతి పౌరుడికి న్యాయం జరగాలని, అందరికి ఆమోద యోగ్యంగా రాజ్యాంగం లిఖించుకోవాలని కమిటీ ఏర్పాటు చేసి, అంబేద్కర్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులు ఎంతో శ్రమించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. దేశంలో ఉన్న విభిన్న జాతులు, మతాలు, జీవన విధానం, జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని అందరికి సమన్యాయం చేయాలని ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రచించారన్నారు. బలమైన దేశంగా ఉండడానికి కారణం మన రాజ్యాంగమేనని, రాజ్యాంగం దేశానికి రక్షణ కవచంలా పనిచేస్తున్నదని అన్నారు. మనమందరం సంతోషంగా జీవిస్తున్నామంటే రాజ్యాంగం చలవే అని, అట్టి రాజ్యాంగాని పరిరక్షిస్తూ భావితరాలకు మెరుగైన సమాజం అందించుటకు మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కుల, మత తారతమ్యాలు లేకుండా 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని, ఈనెల 30 న జరిగే రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో స్వేచ్చగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

నిజామాబాద్‌సిటీ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సమక్షంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో గుర్తుతెలియని పాప లభ్యం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాంధీ నగర్ తాండలో బాలికలను గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసివెళ్లినట్టు రూరల్ ఎస్ఐ మహేశ్ తెలిపారు. కావున పాప సమాచారం ఎవరికైనా తెలిసినా పాపకు సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉన్నా నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను 8712659849 సంప్రదించాలని సూచించారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



ప్రచారం చేస్తున్న ఉపసర్పంచ్

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. ముప్కాల్ ఉప సర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ-లింగం ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన అబివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, చిల్కా రఘు, రఫీ, పోశెట్టి, వెంకట్, రమేష్, మున్నా తదితరులు పాల్గొన్నారు..

సుదర్శన్‌రెడ్డిని గెలిపించండి



పథకాలను వివరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

చేతిగుర్తుకు ఓటువేసి బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని మండలంలోని మంగల్‌పహాడ్, నెహ్రూ నగర్ గ్రామాలలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడారు. ప్రచారంలో మంగల్ పహాడ్ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, నెహ్రూనగర్ సర్పంచ్ అమానుల్లా షరీఫ్, మంగళ్ పాడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి సంతోష్ గౌడ్, రంజిత్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, బూరెడి జయరాం, తెనుగు పెద్దు లు, రంజిత్ గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ - బోధన్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బోధన్, సాలుర మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు అల్లె రమేష్, సొక్కం రవి, రాహుల్ లక్ష్మణ్,కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, కౌన్సిలర్ శరత్ రెడ్డి, పార్టీ నాయకులు బోధన్ పట్టణంలో పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లికి చెందిన తూర్పు రాజన్న ఆదివారం బిజెపి పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డి రాజన్న కు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మేడిదాల రవి గౌడ్, ఆకుల రాము, లక్కారం చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్నవి

కాంగ్రెస్, బీజేపీ చేసి చూపించగలవా

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్నవి మహారాష్ట్రలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేసి చూపించగలవా అని, మహారాష్ట్రలో ఏం చేశారని అక్కడి కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో ప్రచారం చేస్తున్నారని, మహారాష్ట్ర బీజేపీ, కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ నాయకుల ఫైర్ అయ్యారు. ఆదర్శ్ కుంభకోణానికి పాల్పడి ముఖ్యమంత్రి పదవిని కోల్పోయిన అశోక్ చౌహాన్ తెలంగాణకు పాఠాలు నేర్పడం హాస్యాస్పదమని, మహారాష్ట్ర నుంచి అశోక్ చౌహాన్ వంటి కాంగ్రెస్ నేతలు తెలంగాణలో ప్రచారం చేయడం సిగ్గుచేటని, మహారాష్ట్రలో ఏమీ చేయని కాంగ్రెస్ నాయకులు ఇక్కడికి వచ్చి ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ లో ప్రచారం చేసే హక్కు మహారాష్ట్ర బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లేదని, మహారాష్ట్రలో ఉన్న అనేక సమస్యలను గాలికొదిలేసి ఆ రాష్ట్ర కాంగ్రెస్, బీజేపీ నాయకులు తెలంగాణలో ప్రచారం చేస్తున్నారని మాహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ ప్రచారం చేసే హక్కుల ఆ రెండు పార్టీల నాయకులకు లేదని తేల్చిచెప్పారు.బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల ప్రచారం చేయడానికి మహారాష్ట్ర బీఆర్ఎస్ కోఆర్డినేటర్ వల్యాల

- మహారాష్ట్ర నేతలపై బీఆర్ఎస్ మహారాష్ట్ర నాయకుల ఫైర్

నగేష్ నేతత్వంలో ఆ రాష్ట్ర నాయకులు ఆదివారం నాడు నిజామాబాద్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని కలిశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నేతలు విలేకరులతో మాట్లాడుతూ..మహారాష్ట్ర నుంచి అశోక్ చౌహాన్ వంటి కాంగ్రెస్ నేతలు తెలంగాణలో ప్రచారం చేయడం సిగ్గుచేటని, మహారాష్ట్రలో ఏమీ చేయని కాంగ్రెస్ నాయకులు ఇక్కడికి వచ్చి ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల పట్ల అక్కడి ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే తాము బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చామని చెప్పారు. ఆదర్శ్ కుంభకోణానికి పాల్పడి ముఖ్యమంత్రి పదవిని కోల్పోయిన అశోక్ చౌహాన్ తెలంగాణకు పాఠాలు నేర్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఆయనే గెలవడం కష్టంగా ఉన్న పరిస్థితి ఉండగా ఆయన తెలంగాణకు వచ్చి ప్రచారం చేయడం ఉంటో అర్థంకావడం లేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న ఒక్క పథకం కూడా మహారాష్ట్రలో లేదని, అలాంటప్పుడు ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు తెలంగాణలో ప్రచారం చేసే హక్కు లేదని తేల్చిచెప్పారు. రైతుల కోసం మహారాష్ట్రలో ఏమీ జరగడం లేదని అవన్ని వదిలిపెట్టి తెలంగాణలో ప్రచారం చేయడం పట్ల అక్కడి ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని వివరించారు. దమ్ముంటే తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్నవి మహారాష్ట్రలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేసి చూపించగలవా అని సవాలు విసిరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొంగల ముఠాగా తయారయ్యాయని మండిపడ్డారు. తెలంగాణకే కాకుండా మాహారాష్ట్రకు కూడా బీఆర్ఎస్ పార్టీ అవసరమని, సీఎం కేసీఆర్ చేస్తున్న ఆదర్శవంతమైన పాలన మహారాష్ట్రలో కూడా రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే 170 గ్రామ పంచాయతీలను బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుందని గుర్తు చేశారు. రైతులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని చెప్పారు. సమావేశంలో మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సచిన్ సొంటక్కే, సంతోష్ బోస్లే, సంతోష్ బోరా, మోసిన్ షేక్, హాజీ షానవాజ్ బాగ్ వాన్, భాస్కర్ మర్గల్, సుకుమార్ సిద్ధం, శుభమ్ పాటిల్, అజిత్ సొంకట్లే తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం.. నోట్ల గాలం

- గ్రామాలకు రావాలని ఫోన్లద్వారా సమాచారం

నవతెలంగాణ-ఆర్మూర్

ఓటర్లను అన్ని విధాలుగా ప్రలోభాలకు గురిచేసి ఓట్లను కొల్లగొట్టడమే లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఓటర్లను నయానో భయానోఒప్పించి వారి మద్దతు సంపాదించుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు. ఎన్ని డబ్బులు అయినా చెల్లించేందుకు పార్టీలు వెనక్కి వెళ్లడం లేదు. మహిళా ఓటర్లకు, బీడీ కార్మికులకు, కుల సంఘాలకు గాలం వేసే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ఖరారైన అభ్యర్థుల పార్టీ నాయకులు ఇప్పటికే స్థానికంగా ఉన్న నేతలంతా ఆ దిశగా బేరసారాలు మొదలుపెట్టారు. ప్రలోభాలకు పార్టీలు తెరలేపడంతో సర్వత్రా ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ఇతర ప్రాంతాల్లోని బంధువులకు, వ్యాపారులకు మిత్రులకు కూడా భారీగా నగదు పంపుతూ ఓట్లు వేయడానికి ఈనెల 30న గ్రామాలకు రావాలని ఫోన్ల ద్వారా సమాచారం పంపుతున్నారు. మరికొన్ని చోట్ల రహస్యంగా దాచిన మందును రాత్రి ప్రాంతాల్లో గ్రామాలకు తరలిస్తున్నారు .గ్రామస్థాయి నేతలకు, మండల స్థాయి నేతలకు, నియోజకవర్గ స్థాయి నేతలకు డబ్బులతో చేతులు తడుపుతూ రేటు నిర్ణయించి డబ్బు పంపిణీ చేయడం జరుగుతుందని తెలుస్తోంది.

వీరన్న గుట్టతో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం ఆదివారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. సుదర్శన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆరు గ్యారెంటీ పథకాలతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి చేయూతను అందించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షౌకత్ అలీ, బన్సియా నాయక్, వినోద్, మస్కం మౌనిక, జమాల్, ఆర్లిదాస్, బుడ్డు, ప్రవీణ్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

దండిగుట్ట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధనుంజయ్ ఆధ్వర్యంలో గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. పి.సుదర్శన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని వారు కోరారు. కార్యక్రమంలో రామ్ చందర్, చరణ్ సింగ్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

నమో నారసింహా...

కన్నుల పండువగా రథోత్సవం

నవతెలంగాణ-భీమ్‌గల్

నింబాచల క్షేత్రంపై జరుగుతున్న శ్రీ వారి కార్తీక మాస బ్రహ్మోత్సవాలు రథోత్సవం కన్నుల పండువగా జరిపారు.

వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం..

రథోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీ లక్ష్మీ నరసింహుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి నుండి స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. భక్తులను క్రమబద్ధీకరించేందుకు పోలీస్, స్కౌట్, ప్రైవేట్ వ్యక్తులను వినియోగించారు.



గోవింద నామ స్మరణ మధ్య రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జాతరకు ప్రైవేట్ వాహనాలతోపాటు ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడిపారు. రథోత్సవంలో మినిస్టర్ ప్రశాంత్ రెడ్డితో పాటు అనుచరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మా మద్దతు

- బోర్గం కురుమ సంఘం నాయకుల తీర్మానం

నవతెలంగాణ-మోపాల్

మండలం బోర్గం గ్రామానికి చేందిన కుర్మా సంఘం, శ్రీ సాయి లక్ష్మి నగర్ కాలనీ వాసులు నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతు తెలుపుతున్నట్లు పార్టీ గ్రామ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూడా చైర్మన్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేసినా సంక్షేమ పథకాలు రూరల్ ఎం ఎల్ ఏ చేసినా అభివద్ధి పనులను చూసి కారు గుర్తు కు ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కాలనీ వాసులను కోరారు. కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ యన్. చంద్ర శేకర్ రెడ్డి, కుర్మా సంఘం అధ్యక్షులు దాహిని గంగారాం, బి. శ్యామ్ రావు, గంగాధర్, దండు పెంటయ్య మరియు సాయి లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కుల సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



తీర్మానం చేసిన కురుమసంఘం నాయకులు

తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తుంది

- త్వరలో రాష్ట్రంలో కారు టైరు పంచర్ కాబోతుంది
- జాతీయ కాంగ్రెస్ మీడియా ఇన్ఛార్జ ఎంపీ జయరాం రమేష్



మాట్లాడుతున్న జయరాం రమేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ గాలి వీస్తుందని, త్వరలో రాష్ట్రంలో కారు టైర్ పంక్చర్ కాబోతుందని జాతీయ కాంగ్రెస్ మీడియా ఇంచార్జి, ఎంపీ జైరాం రమేష్ అన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్ర తర్వాత దేశంలో కాంగ్రెస్‌లో జోష్ పెరిగిందని, అదే జోష్ లో కర్ణాటకలో విజయం సాధించామని అన్నారు. తెలంగాణ లోనూ ఆశించినంతగా అభివృద్ధి జరగలేదని, కేవలం బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ పైనే దృష్టి పెట్టిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కానీ పదేళ్ల పాలనలో ప్రజాపాలన కంటే కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చింది తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం కానీ కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్ మినహా పెట్టుబడులు రాలేదని, ఉద్యోగ అవకాశాలు లేక యువత ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకే నాణానికి రెండు వైపులా బొమ్మల లాంటివని, కానీ దానికి మూడవ మొహంగా ఎంఐఎం ఉందన్న విషయాన్ని మరువరాదన్నారు. బీజేపీకి బీఆర్ఎస్, బీ టీం అయితే, ఎంఐఎం సీ టీం అన్నారు. ప్రస్తుతం జరిగేవి తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించండి, ప్రజల తెలంగాణను నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీ స్కీంలు పెట్టిందని, వాటిని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అమలు చేస్తున్నస్కీంలపై అనుమానాలు ఉంటే అక్కడికి వెళ్లి చూడొచ్చన్నారు. దేశంలో మతకల్లోలాలు, సాంప్రదాయాల పేరుతో పని చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, 70శాతం తక్కువ కాకుండా సీట్లు గెలుస్తున్నామన్నారు. కాంగ్రెస్ గాలి వీస్తుందని, ఒకప్పటి కాంగ్రెస్ కాదని ఇప్పటి వరకు కాంగ్రెస్ వీడిన వారంతా వెనక్కి వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరగడం ఖాయమని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా అమలు చేస్తామన్నారు. సమావేశంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ పరిశీలకులు ఏబీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తాహెర్ బిన్ హందాన్, పాల్గొన్నారు.

రుణమాఫీని ఆపిందే కాంగ్రెస్

- 3 తరువాత రుణమాఫీ ప్రారంభం
- మంత్రి వేముల ఎన్నికల ప్రచారం


ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవ తెలంగాణ-బాల్కొండ

రుణమాఫీని ఆపింది కాంగ్రెస్ పార్టీయేనని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మహా అంటే మూడో తారీఖు దాకా ఆపగలరు.. అటు తరువాత రుణమాఫీ వర్తింపు తిరిగి ప్రారంభం అవుతుందని అన్నారు. ఆదివారం మండలంలోని వన్నెల్(బి), బోదెపల్లి, చిట్టాపూర్‌లో ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి, తన వియ్యంకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకుడు దయానంద రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరవై నాలుగ్గంటల కరెంటు ఇస్తున్న తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు అర్రాస్ పాటలాగా కరెంటు గంటలను తగ్గిస్తూ మాట్లాడుతున్నారన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణకు వచ్చి ఐదు గంటల కరెంటు అని మాట్లాడుతుంటే.. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌తో పోటీ పడ్డట్టు మూడు గంటల కరెంటే అంటున్నాడని గుర్తు చేశారు. మొత్తానికి ఇరవై నాలుగ్గంటల కరెంటును పోటీ పడి మరీ ఎగ్గొట్టే ఆలోచనలు కాంగ్రెస్ కర్ణాటక అధిష్టానం, తెలంగాణ అధిష్టానం కుట్రలు పన్నుతున్నాయన్నారు. తనకు పిల్లనిచ్చిన బోదెపల్లి గ్రామం, తన కొడుకుకు పిల్లనిచ్చిన చిట్టాపూర్ గ్రామం తనకు తన సొంత గ్రామం వేల్పూర్ లాంటివేనన్నారు. బోదెపల్లికి రూ.34కోట్లతో అభివృద్ధి, సంక్షేమ ఫలాతలు అందాయన్నా రు. ఎస్సారెస్పీ పునర్జీవం పథకంతో వరద కాలువ లు నింపడం వల్ల, కొత్త సబ్ స్టేషన్ నిర్మించడం వల్ల బోదెపల్లిలో ఎంతో మంది రైతులకు మేలు జరుగుతున్నదన్నారు. బోదెపల్లిలో ఇందిరమ్మ కాలనీలో మిగిలిన సీసీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. 58 మందికి గృహలక్ష్మీ మంజూరులిచ్చామన్నారు. చిట్టాపూర్‌కు లిఫ్ట్ మంజూరు చేయించానన్నారు. గ్రామంలో 90 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. పునర్జీవంతో పోచంపాడ్‌లో నీటికి ఢోకా లేదని, పోచంపాడ్‌లో నీళ్లుంటే గుత్ప లిఫ్టుకు డోకాలేదని, దీనివల్ల చిట్టాపూర్ చెరువులకు నీటికి ఢోకా లేదని అన్నారు. చిట్టాపూర్‌కు అడిగినవి, అడగనివి అన్నీ చేసిపెట్టానన్నారు. ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లక్ష్మీ ఇంకో నాలుగైదు రోజులే ఉంటుందని, ఎల్లకాలం లక్ష్మీ ఎవరో గుర్తించి ఓటు వేయాలని అన్నారు. డాక్టర్ మధుశేఖర్ మాట్లాడుతూ.. నిజాయితీగా ఉండే వేముల ప్రశాంత్‌రెడ్డిపై విపక్ష నాయకులు బురద జల్లుతున్నారని అన్నారు. వర్గీకరణ అంశంపై విడదీసే రాజకీయాలను చేసే పార్టీలను నమ్మవద్దని, అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్, అజాద్ సైతం కేసీఆర్‌ను కొనియాడారని గుర్తు చేశారు. దయానంద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అవసరాలు గుర్తించిన నాయకులను మళ్లీ గెలిపించుకోవాలని అన్నా రు. ఎవరూ ఇప్పటి వరకు అందించలేన న్ని విలువైన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చేశారన్నారు. సేవలను గుర్తించి చిట్టాపూర్ ప్రజలు ప్రశాంత్‌రెడ్డికి మంచి మెజారిటీ ఇవ్వాలని కోరారు. బీఆరెస్ ప్రభుత్వం రాకముందు అరకొర కరెంటుతో హైదరాబాద్‌లో ఎన్నో పరిశ్రమలు డీజిల్ తదిత ర ఇంధన ఖర్చులు భరించలేక మూతపడ్డాయ న్నారు. బీఆరెస్ వచ్చాక సీఎం కేసీఆర్ కృషితో నిరంతరాయంగా పరిశ్రమలు కొనసాగుతున్నాయన్నారు.

కారుదే గెలుపు

- ప్రజా ఆశీర్వాద సభల్లో ఆశన్నగారి జీవన్ రెడ్డి


ప్రచారంలో మాట్లాడుతున్న ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ బీఆర్ఎస్‌కు కంచుకోట అని, మళ్లీ 'కారు' దే గెలుపుబాట అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 15,16,17,20,22వ వార్డుల్లో 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించారు. జీవన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి మళ్లీ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలని ప్రచారం చేశారు. డప్పు,వాయిద్యాలు,మేళ తాళ్లాలతో ప్రజలు మంగళ హారతులు పట్టారు. మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలత పూలవాన కురిపించి స్వాగతం పలికారు. .

ఈ సందర్భంగా ప్రజాశీర్వాద బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ ఆయా వార్డుల ప్రగతి నివేదికలను ప్రజల ముందు ఉంచి ఇంత అభివృద్ధి సాధించిన తనను మరోమారు దీవించాలని అర్థించారు. ఇది ఎవరూ ఊహించని అభివృద్ధి. పదేళ్ల క్రితం ఆర్మూర్ టౌన్ ఎట్లుంది?.నేడు ఎట్లయింది అని అన్నారు. పథకాలను రద్దు చేయాలని చూస్తున్న కాంగ్రెస్, బీజేపీ లనే మన ఓటు ద్వారా తరిమికొడదామని అన్నారు. ఆర్మూర్ అభివృద్ధి మరింత వేగంగా పరుగులు పెట్టాలంటే కారు గుర్తుకు ఓటేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రెండు నెలల్లోనే..
హామీలన్నీ అమలు చేస్తాం

- ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి పి. వినయ్ కుమార్‌రెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలోనే హామీలన్నీ అమలు చేస్తామని ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మండలంలోని మాణిక్ బండారు తండా, మాణిక్ బండారు, అమ్రాద్, అమ్రాద్ తండా, ముత్యం పల్లి, ఒడ్యాట్ పల్లి, మందన్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తే కమిషన్ల రావని ఒక్క ఇల్లు కూడా బీఅర్ఎస్ కట్టించలేదని తెలిపారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, పింఛను ఇవ్వలేదని గుర్తు చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మార్పు కోరుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజార్ కిషన్ రావు మాట్లాడుతూ.. తొమ్మిది సంవత్సరాల్లో ఏమి జరిగిందో అందరికీ తెలుసని కాబట్టి ప్రతి ఒక్కరూ గమనించి మార్పులో భాగంగానే వినయ్ అన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవిప్రకాష్, బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజార్ కిషన్ రావు, పంచాయతి రాజ్ సంఘటన అధ్యక్షులు గంగాధర్ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ దయాకర్ రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, సింగ్ విండో మాజీ వైస్ చైర్మన్ కంటజి రాజేశ్వర్, పురుషోత్తం, మాజీ ఎంపిటిసి నర్స గౌడ్, రవి, దన్యల్, జనార్దన్, మాజీ జడ్పీటిసి గోపాల్ నగేష్, జీబి గోవర్ధన్, మట్ట రాము, జైల్ సింగ్, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలుచేస్తాం

- గంగపుత్ర సంఘం సభ్యులు


వినయ్‌రెడ్డిని సన్మానిస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గంగాపుత్ర సంఘం సభ్యులు ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సోనియా, రాహుల్ గాంధీ నేతృత్వంలో డిసెంబర్ 3న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలుచేస్తామని అన్నారు. తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ సర్పంచ్ మారుతి రెడ్డి గంగాపుత్ర సంఘ సభ్యులు నారాయణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన
అంబేద్కర్ యూత్ సభ్యులు


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను, మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి ముత్యాల సునీల్ కుమార్ ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. అనంతరం ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సబ్బండ కులాలను ఆదుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి
గెలిపించాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ గుప్తా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల ఆటో నగర్‌లో ఆటో టెక్నిషియన్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్నారు. నిజామాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్కో మాజీ చైర్మన్ ఎస్ ఏ అలీం,బి.ఆర్.ఎస్ నాయకులు మీర్ మాజాజ్ అలీ,నవీద్ ఇక్బల్, కరీముద్దీన్ కమల్, ఫయాజ్, అమర్, మతీన్, సన ఉల్లా పాల్గొన్నారు.

కర్ణాటక పథకాలపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

- అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను నెరవేరుస్తాం
- వరికి క్వింటాలుకు 500 బోనస్
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్


ప్రచారంలో మాట్లాడుతున్న సునీల్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కర్ణాటక పథకాలపై మంత్రి ప్రశాంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం వేల్పూర్ మండలం అమీనాపుర్, బాల్కొండ మండలం నెహ్రూ నగర్, కమ్మర్ పల్లి మండలం రాజరాజేశ్వరి నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ, మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారన్నారు. ఒకే కాంటాక్టర్‌ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఐదు సంవత్సరాల క్రితం నియోజకవర్గానికి వచ్చి మన పసుపును మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, వరి పంటకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామన్నారు. పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి 15వేల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12వేల సాయం అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని అన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్నారు. చేయూత పథకం ద్వారా పింఛను 4వేలు, ఆరోగ్య పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అహంకారాన్ని అంతమొందించి ప్రేమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాల ఉపకులాలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారు

- మనువాదులకు బుద్ధిచెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో మాల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని ఆదివారం వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. మాల ఉపకులాలు అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నారని అన్నారు. ఎస్సీ కులాలు విచ్చిన్నం కాకూడదని అన్నారు. దళిత జాతి రాజకీయ అధికారంలోకి రాకుండా పూర్తిగా బానిసలుగా ఉంచాలని అనుకుంటున్నా మనువాదులకు బుద్ధి చెప్పాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఎన్నికల్లో మాదిగ ఓటు బ్యాంకును రాబట్టుకోవడం కోసం బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికుట్రలు చేసినా దళితులు కాంగ్రెస్ వెంబడి ఉంటారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి తెలియని మూర్ఖుడు నరేంద్ర మోడీ అయినందునే, ఎస్సీల భవిష్యత్‌తో రాజకీయ క్రీడలు బీజేపీ ఆడుతుందని తెలిపారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి నీతి నిజాయితీ గల అభ్యర్థులను ఎన్నుకోవాలి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేస్తానంటున్న మూర్ఖుడు నరేంద్ర మోడీ అని తెలిపారు. దళితుల జీవితాల్లో వెలుగులు నిపింది ఇందిర గాంధీనే అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే బంధువులకే అన్ని పథకాలు అమలు చేశారని తెలిపారు. దళిత బంధు పేరిట దగా చేసేందకు కుట్రలు పన్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆడ బిడ్డ పెళ్లికి కల్యాణలక్ష్మి నగదుతో పాటుగా తులం బంగారం, ఒక్కో కాలనీకి మూడు నుంచి 500 వరకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు.

నిజామాబాద్ పట్టణంలోని ఖోజా కాలనీలో ఖోజా కమ్యూనిటీ నాయకులతో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ షబ్బీర్అలీ సమావేశమై మద్దతు కోరారు. వారు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆయన తరపున పట్టణంలో ప్రచారం కూడా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ఖోజా లేదా ఖువాజా ప్రధానంగా నిజారీ ఇస్మాయిలీ షియా సమాజం, భారతదేశంలోని గుజరాత్‌లో ఉద్భవించిందన్నారు. మీలో అందరూ వ్యాపారస్తులుగా స్థిరపడి సమాజ సేవలో ముందు వరుసలో ఉంటారని తెలిపారు. మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

బీఆర్ఎస్‌తోనే
అభివృద్ధి సాధ్యం


ఎమ్మెల్యే సమక్షంలో పలువురు చేరిక

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మళ్లీ బీఆర్ఎస్ వస్తేనే రాష్ట్రంలో, ఇక్కడ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని ముబారక్ నగర్, కేశాపూర్, మాధవనగర్, సారంగాపూర్ తదిత గ్రామాల్లో రూరల్ ఎమ్మెలే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం ప్రచారం చేశారు. మండల నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- అమర్ నాథ్ బాబు

నవతెలంగాణ-బోధన్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బోధన్ నియోజకవర్గ అభివద్ధికి మేనిఫెస్టోను అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా బహుజన సమాజ్ పార్టీ మేనిఫేస్టోతో తో పాటు తాను ప్రత్యేకంగా అమలు చేసిన మేనిఫెస్టోను విడుదల చేస్తున్నట్లు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్ బాబు అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బీఎస్పీ మేనిఫెస్టోలోని బహుజన రైతు భీమా పథకంతో రైతుకు కనీసం మద్దతు ధర కల్పించడం, సావిత్రి పూలే విదేశీ విద్య పథకంతో ప్రతి మండలంలో అంతర్జాతీయ స్థాయిలో పాఠశాల ఏర్పాటు, కాన్షి యువ


మేనిఫెస్టోను విడుదల చేసిన అమర్‌నాథ్ బాబు

లక్షల ఉద్యోగాల కల్పన, దొడ్డి కొమరయ్య భూమి హక్కు పథకంతో భూమి లేని ప్రతి కుటుంబానికి ఎకరం భూమి అందించడం జరుగుతుందన్నారు. గృహ భరోసా పథకంతో ఇల్లు లేని వారికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయడం, చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి పథకంతో మహిళ కార్మికులకు, ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, నూరేళ్ల ఆరోగ్య భీమా పథకంతో 15 లక్షల ఆరోగ్య భీమా ప్యాకేజీ కల్పించడం, బెల్ట్ షాప్‌ల మూసివేత, భీమ్ రక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఉచిత వైద్య సేవలు అందించడం, వలస కార్మికుల నిధి పథకంతో గల్ఫ్ కార్మికులకు ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. బ్లూ జాబ్ విధానంతో ఉపాధి కూలీలకు 150 రోజుల పని కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే తాను ప్రత్యేకంగా అమలు చేసే మేనిఫెస్టోను అమలు చేస్తామని అన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అమరవీరు లకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బోధన్ అసెంబ్లీ ఇన్చార్జ్ సింగడి పాండు, రాష్ట్ర నాయకురాలు అర్చన పాల్గొన్నారు.

గడీల పాలనను సాగనంపండి

- రూరల్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్రంలో గడీల పాలనకు సాగనంపాలని నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ అభ్యర్థి భూపతి రెడ్డి అన్నారు. మండలంలోని మద్దుల్ తండా, వాడి, హొన్నజీపేట, నడిమితండా పంచాయతీ పరిధిల్లో ఆదివారం రోడ్డు షో నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్న ఆకాంక్షలు పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాలు, నియామకాలు జరగలేవని కానీ కల్వకుంట కుటుంబంలో అయితే అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు. మన ప్రాంతం ఉద్యమాల గడ్డ అని, అదే స్ఫూర్తితో కేసీఆర్‌కు బుద్ధిచెప్పేవిధంగా కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొత్తగా ఏర్పడే కాంగ్రేస్ ప్రభుత్వంలో 6 గ్యారంటీలు అమలుచేసి చూపుతామని అన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంట్లో ఎంతమది మహిళలు ఉన్న అందరికి ఆరు హులైన మహిళలకు ప్రతి నెల పించిన్ లతోపాటు, వృద్దులకు 4వేల పించిన్ అందించనున్నామని, రైతులకు రైతుబందు 15 వేలు ఇస్తూ పంటకు గిట్టుబాటు ధర అందించి,2 లక్షలవరకు రుణమాఫీ చేయనున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు అందించి అన్ని వర్గాలకు సమూచిత స్థానం కల్పిస్తామని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, నాయకులు నగేష్ రెడ్డి, మునిపల్లి సాయిరెడ్డి, సంతోష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భవన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జాన్ రెడ్డి, గంగాధర్, బల్ నర్సయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, సుభాష్ పుప్పాల, మనోహర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత వాహనం తనిఖీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ నుంచి బోధన్ ప్రయాణిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కారును ఎన్నికల అధికారులు ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కారులో నుంచి దిగి తనిఖీలకు సహకరించారు. ఈసందర్భంగా అధికారులు, పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, యువకులు, ఇతర పార్టీ కార్యకర్తలు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బషీరాబాద్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యులు, వేంపల్లి గ్రామానికి చెందిన నాయకులు తేలు నర్సయ్య, బడా భీంగల్ గ్రామానికి చెందిన యువజన సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పోచంపాడ్ గ్రామానికి చెందిన భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు గులాబీ గూటికి చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి ప్రశాంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-నిజమాబాద్ రూరల్

గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మల్కాపూర్ తాండ సీనియర్ నాయకులు విస్లావత్ రమేష్ నాయక్ బీఆర్ఎస్‌లో చేరారు.వారికి రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువావేసి ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వసంతరావు నాయక్ , బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు, యువజన అధ్యక్షులు వంశీకష్ణ, గ్రామ సీనియర్ నాయకులు ప్రకాష్ నాయక్, ఉప సర్పంచ్ మోతి, పిఎసిఎస్ చైర్మన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బిచ్చగాడి వేశంలో వినూత్న ప్రచారం

నవతెలంగాణ-కంఠేశ్వర్



బర్రెలక్క స్ఫూర్తితో కెమెరా గుర్తు అభ్యర్థి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మేత్రి రాజశేఖర్ ఆదివారం బిచ్చగాడు వేషంలో ఇంటింటికి తిరుగుతూ వినూత్న ప్రచారం చేపట్టాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత రాజకీయాల్లోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. యువత సిద్ధంగా లేరని, మళ్ళీ వచ్చే ఎన్నికల్లోపు ఓటు అనే ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బర్రెలక్కలాగా ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని అన్నారు.

క్షత్రియ ఇంజినీరింగ్ కాలేజీలో 75వ ఎన్‌సిసి దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూరు గ్రామ శివారు క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 75వ ఎన్‌సిసి దినోత్సవాన్ని పురస్కరించుకొని పన్నెండవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ సూచనల మేరకు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఎర్రం నరసయ్య 2008 ఆగస్టు 15న చైనా భారత్ పాకిస్తాన్ సరిహద్దు అయినటువంటి లడక్ లో ఆపరేషన్ ఏవియేషన్ రక్షక్ వీధులలో భాగంగా హెలికాప్టర్ పేలి చనిపోవడం జరిగిందని, కావున ఈ సందర్భంగా తెలంగాణ బెటాలియన్ సూచనల మేరకు కళాశాలలో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, సెక్రెటరీ కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపాల్ ఆర్కె పాండే, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్, ఎన్సిసి అధికారి వెంకటేష్, చిట్టాపూర్ సర్పంచ్ వనజ గోవర్ధన్ గౌడ్ ,ఉప సర్పంచ్ రాజేందర్ వార్డు సభ్యులు నరేష్, వీరయ్య రాజమల్లు, ఎర్రం నరసయ్య తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కారుగుర్తుకు ఓటేసి

బాజిరెడ్డిని గెలిపించండి

- **మహిళల ఇంటింటి ప్రచారం**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా బీఆర్ఎస్ మహిళలు నడుం బిగించారు. అదివారం ఇందల్ వాయి మండలంలోని ఆయా గ్రామాలలో కచ్చకాయల అశ్విని శ్రీనివాస్ అధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అబివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఈసారి నూతనంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశ పెట్టే పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇందల్ వాయి మండలంలో అభివృద్ధికి నోచుకోని పనులను శాయశక్తులా కషి చేసి పూర్తి చేసినట్లు వారన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో లోలం,మాల్లపుర్ ఎంపీటీసీ ఢికోండ సరిత సుదిర్, చంద్రాయన్ పల్లి సర్పంచ్ లలిత దాస్, మెగ్యానాయక్ తండ సర్పంచ్ లక్ష్మి, లోలం సర్పంచ్ పత్తి మమత శేఖర్, మేఘ్య నాయక్ తాండ ఎంపీటీసీ లలిత గణేష్ మహిళా జనరల్ సెక్రెటరీ పేరుక కర్ణతో పాటు మహిళలు బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మహిళలు

త్రివేణి సంగమంలో భక్తుల కిటకిట

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని వందలాది వాహనాలపై భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి బ స్థానాలను ఆచరించారు. అనంతరం పిండితో తయారు చేసిన దీపాలను వెలిగించి తమ ముక్కులను తీర్చుకున్నారు. గోదావరిలోనున్న రాతి శివాలయం పూర్తిగా మునిగిపోవడంతో, పుష్కర దేవాలయంలో పూజలు చేశారు. అత్యధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఘాట్ లను శుభ్రం చేయించారు. తెప్పలను విడిచి మొక్కలను తీర్చుకున్నారు.

ప్రశాంత్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ చర్చిలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మధ్యాహ్నం ప్రార్థన సమయంలో చర్చికి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు క్రిస్టియన్ సోదర సోదరీమణులతో ముచ్చటించారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. క్రిస్టియన్ ల కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అన్ని మతాలను సమానంగా గౌరవించి, ఆయా మతాల పండుగలకు కానుకలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. నియోజకవర్గాన్ని ఆయన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి ముచ్చటగా మూడవసారి అసెంబ్లీకి పంపాలని కోరారు. సర్పంచ్ సక్కారం అశోక్, టిఆర్ఎస్ నాయకులు బైకాన్ మహేష్, పాస్టర్ ఎం.రణవీర్, సంఘ పెద్దలు మనోహర్, సామ్యూల్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల నాయకులు

క్రీడాకారులను అభినందన

నవతెలంగాణ-డిచ్‌పల్లి /నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నిజామాబాద్ బీసీ వెల్ఫేర్ క్రీడాకారులను ఆర్సిఓ సత్యనాత్ రెడ్డి ఆదివారం అభినందించారు. తుర్కపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు మార్చ్ ఫాస్ట్‌లో మొదటి స్థానం, ఖో ఖో ద్వితీయ స్థానం, వాలీబాల్ ద్వితీయ స్థానం, హై జంప్, 3కె పరుగు పందెంలో పథకాలు సందించిన జిల్లా జట్టును అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్స్ రవికుమార్, అరుణ, పిడి హన్మంతు రెడ్డి, పిఈటీలు వినోద్, నరేష్ ఉన్నారు.



అభినందిస్తున్న ఆర్సీవో

బిగాల గణేష్‌ను గెలిపించండి



నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్‌కో ఆర్డినేటర్ మహేష్ బిగాల ఆదివారం మిర్చి కాంపౌండ్‌లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాలని గెలిపించి అభివద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ బురుగుపల్లి కల్పన మల్లేష్ గుప్త, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి ఉత్సవాలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోనపి బ్రహ్మాజీ వాడి శివారులోని సిద్దులగుట్ట ఆవరణలో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు తాడువాయి మండలంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల మండలాలైన లింగంపేట, నాగిరెడ్డిపేట, కామారెడ్డి, గాంధారి, భిక్కనూరు మండలాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్మోహన్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు .

రాజ్యాంగం ద్వారానే అన్నివర్గాలకు న్యాయం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/కంఠేశ్వర్/బోధన్

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పతని నితిన్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడంతో పాటు ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయన్నారు.

కంఠేశ్వర్: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. జయ్ రామ్ (లా అండ్ ఆర్డర్) బి.ఆర్. అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. జరిగింది. ఈ సందర్భంగా అదనపు డిప్యూటి కమిషనర్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించయాకె, కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, ఎ.ఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది. హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.



బోధన్: నివాళ్లు అర్పిస్తున్న గ్రామస్తులు



కంఠేశ్వర్ : ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏసీపీ

బోధన్: సాలూర మండలం ఖజాపుర్, బోధన్ మండలం కొప్పర్గ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంచి డా.బీఆర్ అంబేద్కర్ రంచించిన రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య, భీమ్ రావ్ శేరే, గంగాధర్ పటేల్, మాజీ ఉప సర్పంచ్ గంగాధర్, యువకుల, కొప్పర్గలో రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతో సమాన హక్కులు

- పలు చోట్ల ఘనంగా రాజ్యంగ దినోత్సవ వేడుకలు
- అంబేద్కర్ విగ్రహానికి పలువురి నివాళి

నవతెలంగాణ-పిట్లం/సదాశివనగర్

పిట్లం మండల కేంద్రంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను దళితుల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బాన్సువాడ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు , అవకాశాలు సిద్ధాంతముతో మన దేశ రాజ్యాంగం రూపు దిద్దుకుందని అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ సభ్యులు రాజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందన్నారు. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 2015లో కేంద్ర ప్రభుత్వము నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పిట్లం టౌన్ అధ్యక్షులు చిలుక శ్రీనివాస్ , ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వెండి యాదవరావు, బిచ్కుంద అధ్యక్షుడు గుండ్ల లక్ష్మణ్, సాయిలు, గంగన్న, శ్రీనివాస్, మండల దళిత నాయకులు పాము గాని పామయ్య, జంగం లక్ష్మణ్, బక్క జ్యోతి రాజ్, చిలక సాయిలు, మారుతి, సంజీవ్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

సదాశివనగర్: సదాశివనగర్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగా న్ని ఆమోదించిన దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాలవేసి నివాళి అర్పించారు. భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ హక్కులు సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగాన్ని రూపుదిద్దునటువంటి రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సాయిరెడ్డి, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు కవిన్, ఎస్సీ విభాగం మండల జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్, గ్రామ అధ్యక్షుడు చిందం రాజయ్య, సీనియర్ నాయకులు కొమ్ము సాయిలు, సింగరా యపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

కన్నతల్లి లాంటి పార్టీకి మోసం

- గంగారాం దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి : కాగ్రెస్
- ఆరేండ్ల పాటు సస్పెండ్ చేసిన పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. కన్నతల్లిలాంటి పార్టీకి మోసం చేయడం తగదనిఅన్నారు. ఆదివారం పెద్దకొడప్‌గల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాగా కాంగ్రెస్ అధిష్టానం ఆయనను ఆరేండ్ల పాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 1978 సంవత్సరంలో ఇందిరా గాంధీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొంది అప్పటినుండి జుక్కల్ నియోజకవర్గానికి ఎస్సీ రిజర్వేషన్ ఉండటం వలన కాంగ్రెస్ పార్టీ తొమ్మిది సార్లు అవకాశం ఇస్తే ఐదు సార్లు ఓటమిపాల య్యారని తెలిపారు. అప్పటినుండి ఏ కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోకు ండా గంగారమే వేలాది కోట్ల రూపాయల ఆస్తి సంపాదించుకున్నట్టు తెలిపారు. ఎక్కడపడితే అక్కడ ఇల్లులు నిర్మించుకున్నాడని కార్యకర్తలకు ఇతని వల్ల ఎలాంటి ఉపయోగం కూడా లేదని తెలిపారు. 46 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి సేవ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గంగారం, హనుమంత్ షిండే ఇద్దరు కూడా ఇసుక దొంగలే అని అన్నారు. మద్నూర్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు పార్టీకి ద్రోహం చేయనని జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు సపోర్ట్ చేస్తానని చెప్పి నేడు పాత్రికేయుల సమావేశంలో కారు గుర్తుకు ఓటు వేయమని చెప్పడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. కార్యక్రమంలో చిప్ప మోహన్, మల్లప్ప పటేల్, నాగిరెడ్డి, హైమద్, రామ్ సింగ్ పండరి పాల్గొన్నారు.

ఉద్యమకారుడికి అండగా నిలబడుదాం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ ఉద్యమ కారునిగా, కష్టాల్లో ఉన్న పేదలకు నేనున్నానని భరోసా కల్పించిన స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను, మరోసారి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కన్నాపూర్ తాండ సర్పంచ్ చందర్ నాయక్, ఉప సర్పంచ్ కోరారు.

ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి, బిఆర్ఎస్ హయాంలో చేసి న అభివృద్ధి, మళ్లీ అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాములు, శంకర్, మాన్సింగ్, కొమిరియా, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీతోనే..

- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు బీఆర్ఎస్‌తోనే మేలు కలగనున్నట్టు తెలిపారు. మండలంలోని పెద్ద దేవి సింగ్ తండా, బూరుగుపల్లి, కాస్లాబాద్, గ్రామాల నుంచి ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగాఎంపీపీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతరపార్టీల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్నారన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని, మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని వివరించారు.



బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

కలిసికట్టుగా పార్టీ కోసం కృషిచేసి గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్తులో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోతామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సర్పంచ్ తిరుమల్ రెడ్డి, బాన్సువాడ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావుపటేల్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గుండె రావు పటేల్, సొసైటీ డైరెక్టర్ దస్తారెడ్డి, ప్రకాష్, అస్రాజ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల క్విజ్ పోటీలు



ప్రశంస పత్రాను చూపిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్

భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, మర్కల్ యందు ఆదివారం అంతర్ కళాశాలల క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాధిక ఆధ్వర్యంలో నిర్వ హించగా.. కామారెడ్డి పట్టణంలో ఉన్న ప్రభు త్వ, ప్రైవేటు కళాశాలల నుండి విద్యార్థులు హాజరైయ్యారు. ఈ క్విజ్ పోటీలను ఆర్ట్స్ విభాగం నుండి డాక్టర్ ఎస్ చంద్రిక, డాక్టర్ డి. శ్రావణి సి. అనిత నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమం ద్వారా భారత రాజ్యాంగం గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పది టీమ్స్ పాల్గొన్న ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ద్వితీయ స్థానంలో గవర్నమెంట్ సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల నిలిచాయి. వారికి బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి విద్యా ర్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి. రేణుక, అధ్యాపక బృందం మరియు, ఇతర కళాశాలల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సురేందర్ హయాంలోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుత్ను నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సురేందర్ హయాంలోనే ఎల్లారెడ్డి అభివద్ధి జరిగినట్టు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యుడు లొంకల పల్లి అశోక్ రెడ్డి తెలిపారు. ఆదివారమిక్కడ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత 5 సంవత్సరాలకు ముందు ఉన్న ఎల్లారెడ్డి ఇప్పుడు ఉన్న ఎల్లారెడ్డికి ఎంతో తేడా ఉందని.. ఎన్నో అభివృద్ధి పనులు కొనసాగు తున్నట్టు తెలిపారు. తాము యూఎస్ లో 500 మందితో కూడిన సభ్యులం ఉన్నామని, అక్కడ మదన్ మోహన్ ఎం చేస్తాడో తామంద రికీ తెలుసు అని ఏవో ఫేక్ ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టె ప్రయత్నం చేస్తున్నారు అని ఆరోపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

నెలకు ఒక్క రూపాయి జీతంతో పనిచేస్తా

- కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అభ్యర్థి మదన్మోహన్

నవతెలంగాణ-తాడ్వాయి

తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నెలకు ఒక్క రూపాయి జీతంతో పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అభ్యర్థి మదన్మోహన్ తెలిపారు. ప్రభుత్వం ఎమ్మెల్యేకు అందించే జీతాన్ని తీసుకొని ఆ జీతంతో నియోజకవర్గంలోని పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు.తాడ్వాయి మండలంలో ఆయన ఆదివారం ప్రచారం నిర్వహించారు. తాడ్వాయి పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... తన జీవితమంతా పేద ప్రజలకే అంకితం చేస్తానని తెలిపారు. తీవ్రమైన కరోనా సమయంలో తాను ఇంటి నుంచి బయటకు వచ్చి పేద ప్రజల ప్రాణాలు కాపాడానని అన్నారు. ఎల్లారెడ్డిలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలుపొందిన జాజాల సురేందర్ కెసిఆర్‌కు డబ్బులకు అమ్ముడుపోయాడన్నారు. కేసీఆర్ కు డబ్బులకు అమ్ముడుపోయి తాను సంక్షేమ పథకాల కోసమే బీఆర్ఎస్ పార్టీలో కలిశానని తప్పుడు మాటలు చెప్పాడని విమర్శించారు. ప్రతి పనిలో 40 శాతం కమిషన్లు తీసుకుంటూ తన స్వార్థం కోసం పనిచేసిన సురేందర్ కు గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందగానే తాడువాయి మండల కేంద్రంలో క్రీడాకారుల కోసం అధునాతనమైన స్టేడియాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. రాష్టంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకున్న టిఆర్ఎస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకిటి సుగుణాకర్‌రెడ్డి, గడ్డం వెంకట్రామిరెడ్డి, జంగం రాజు, అంబీర్ శ్యామ్ రావు, మెట్టు రామచంద్రం, జలంధర్ రెడ్డి, అంబీర్ మధుసూదన్ రావు, నల్లవెల్లి సాయి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళీమోహన్, కంది శివరాములు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న మదన్మోహన్

బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

- బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల రాజీనామా

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని మోతే గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనమా చేసిన ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని నల్లమడుగు లోని ఎమ్మెల్యే నివాసంలో వారికి జాజాల సురేందర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. సంక్షేమ పథకాలతో ఆకర్షితులపై బీఆర్ఎస్‌లో చేరికలు పెరుగుతున్నట్టు తెలిపారు.



బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించినట్టు పార్టీ మండల అధ్యక్షులు దివిటి రమేష్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించినట్టు తెలిపారు. తమ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే జాజల సురేందర్‌కు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

అధికారులు ఓటేసేందుకు కామారెడ్డిలో ఫెసిలిటేషన్ కేంద్రాలు

● జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్



ఫెసిలిటేషన్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేష్ పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు వీలుగా జిల్లా కేంద్రంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఈ నెల 28 వరకు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతాయని అన్నారు. జుక్కల్, ఎల్లారెడ్డి నియోజక వర్గాలకు సంబంధించి కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో, కామారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి కామారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో ఫెస్లిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగి ఉండి ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసిన ప్రతిపాదనలన్నింటిని సంబంధిత జిల్లాలకు పంపామని వారంతా కలెక్టరేట్ లోని 25 నెంబరు గదిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవ లసినదిగా కలెక్టర్ కోరారు. సందేహాల నివృత్తి కోసం 9494261915, 9052465700 నెంబర్లను సంప్రదించవలసినదిగా సూచించారు.

కారు గుర్తుకే ఓటెయ్యండి

● కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గంగారాం సంచలన ప్రకటన ● నన్ను అవమానించిన వారికి నా తడాఖా ఏంటో చూపిస్తా
● లక్ష్మీకాంతారావు ఎస్సీ కాదు.. మున్నూరుకాపు ● డబ్బులు ఇస్తే టికెట్ ఇవ్వడం సమంజసం కాదు ● కాంగ్రెస్‌పై గంగారాం ఫైర్



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

'నాకు టికెట్ ఇవ్వకపోయినా సప్పుడు చేయలే. కానీ నాకు క్యాడరే లేదని, నాకు టికెట్ ఇస్తే ఓట్లే పడవని అధిష్ఠానం వద్ద చెప్పినట్టు తెలిసింది. నా తడాకా ఎంటో చూపిస్తా. నా అభిమానులు, అనుచరులు ఈసారి కారు గుర్తుకు ఓటు వేయాలని' కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గంగారాం సంచలన ప్రకటన చేశారు. ఆదివారం పెద్దకొడప్‌గల్‌లోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

ఈ సందర్భంగా గంగారాం తన అభిమానులను తన వర్గం వారు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కారు గుర్తుకు ఓటు వేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు క్యాడర్ లేదని ఓట్లు పడవని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా తన సొంత మండలంలోని వారి సతీమణి జడ్పిటిసి కి పోటీ చేసినప్పుడు ఓడిపోయిందని చెప్పి అధిష్ఠానం నుంచి టికెట్ రాకుండా చేశారని పలువురు చర్చిస్తున్నారు కాబట్టి ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశానని తెలిపారు. తనకు ఎంత క్యాడర్ ఉంది అని నిరూపించు కోవడం కోసమే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయమని చెప్తున్నానని సంచలన వ్యాఖ్య చేశారు. తాను 1978 సంవత్సరంలో జుక్కల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఏం తెలియని స్థాయిలో గెలిచానని అప్పటినుండి నేటి వరకు సుమారు 46 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో కొనసాగానని పార్టీ అధిష్ఠానం చెప్పిన విధంగా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తన భుజాలపై పార్టీని ముందుకు తీసుకెళ్లానని అటువంటి పార్టీ అధిష్టానం నన్ను ద్రోహం చేసిందని తెలిపారు. సుదర్శన్ రెడ్డికి ఒక న్యాయం నాకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన సమయంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా నిజామాబాద్‌లోని మధు గౌడ్, బాలా గౌడ్ ఓటమికి పనిచేసిన వ్యక్తికి సీటు కేటాయించారన్నారు. పార్టీ కోసం పనిచేసిన తనకు టికెట్ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

లక్ష్మీకాంత్‌రావు ఎస్సీ కాదు.. బీసీ

తాను దళితుడైనందుకే తనకు టికెట్ ఇవ్వలేదని వాపోయారు. లక్ష్మీకాంత్‌రావు ఎస్సీ కాదని, టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మీకాంతరావు అసలు ఎస్సీ అభ్యర్థి కాదు బీసీ సామాజిక మున్నూరు కాపు వర్గానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దళిత నియోజకవర్గంలో ఇతర కులాల వారికి టికెట్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ సంప్రదాయమా అని ప్రశ్నించారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ కోసం కష్టపడ్డ వారికి రానున్న రోజుల్లో టికెట్లు కేటాయించాలని డబ్బులు ఇచ్చేవారికి పార్టీ టికెట్లు కేటాయించినట్లయితే కాంగ్రెస్ పార్టీ మనుగడను కోల్పోతుందని ఆయన అన్నారు.

వేగంగా మారుతున్న సమీకరణలు

పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా పోటీ ఉండనుందని భావించగా.. తాజాగా కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గంగారాం కారు గుర్తుకే ఓటు వేయాలని తన అభిమానులను, అనుచరులకు పిలుపు ఇవ్వడంతో చర్చనీయాంశం అయింది. రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుంది. జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుదీర్ఘ అనుభవం ఉన్న గంగారాం తనను అవమానిస్తున్న వారికి గట్టిగా బదులు ఇచ్చేందుకు సిద్ధమవ్వడం గమనార్హం.

పోడు భూములకు, గుడిసె వాసులకు పట్టాలిప్పిస్తా

● బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాధ సిద్ధి రాములు

నవతెలంగాణ-కామారెడ్డి/మాచారెడ్డి

పోడు భూములకు పట్టాలిచ్చి, నిరుపేదలకు, పూలే అంబేద్కర్, కాలనీ, జంగంపల్లిలో గుడిసె లు వేసుకుని నివాసం ఉంటున్న వారికి, పోడుభూములకు, పట్టలు ఇచ్చి మీ భూములు కబ్జా కాకుండా చూస్తానని బీఎల్ఎఫ్ కామారెడ్డి అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు హామీఇచ్చారు. డబల్ బెడ్రూంలు ప్రతి ఒక్క అర్హుడికి వచ్చేలా కృషి చేస్తానని, డబుల్ బెడ్రూంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి అర్హులకు ఇండ్లు ఇప్పిస్తానని చెప్పారు. ఆదివారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూంలు, పూలే అంబేద్కర్ కాలనీ, రామేశ్వర్ పల్లి, రామేశ్వర్ పల్లి తండా, శబ్దిపూర్ తండా, వెల్లుగొండ, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం పాల్వంచ మండలం వేల్పుగొండలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులకు శాశ్వతంగా పట్టాలి ఇప్పించి, ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూములు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేసి మీకు అందుబాటులో ఉంటానన్నారు. బహుజన వ్యక్తుల నుండి వచ్చిన నేను బహుజనులకు న్యాయం చేయడం కోసం పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిరిగాద సబిత, బిఎల్ ఎఫ్,రాష్ట్ర నాయకులు వడ్ల సాయికృష్ణ, శ్యామల, ప్రమీల, ప్రత్యూష, రూపతిరెడ్డి, దర్పొరెడ్డి, క్రిరెవార్, నగేష్, బాల్ కిషన్, తదితరులు, నందు, శ్రీనివాస్, మురళి,స్లైనాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిద్దిరాములు

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రెండో వార్డులోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రజిత రెడ్డికి మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. నుదుటున తిలకం దిద్ది గెలుపు జీవన్‌రెడ్డిదే అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రజిత రెడ్డిని శాలు వాతో సన్మానించారు. కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వాతి సింగ్ బబ్లు, మున్సిపల్ కౌన్సిలర్లు సంగీతా ఖాందేష్, వనం శేఖర్, జంబి హనుమాన్ మందిర కమిటీ మాజీ చైర్మన్ చౌకె లింగం, బీఆర్ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, జాగృతి నియోజకవర్గ కన్వీ నర్ మక్కల సాయినాథ్, విట్టోబ శేఖర్, సత్యనా రాయణ, నీరడి రాజా, ఉదయ్, నరేష్, గోక శరత్, నవీన్, వినోద్, శర్మ, రవి, ప్రశాంత్, గోదావరి, రుకుంబాయి, పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి రజిత

కాంగ్రెస్‌లో చేరికలు

● ఆహ్వానించిన డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు భారీ సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు చేరుతున్నారని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం డిచ్‌పల్లి మండలంలోని ముల్లంగి గ్రామంలో సర్పంచ్ లావణ్య మధుసూదన్ రెడ్డితోపాటు జి గంగారెడ్డి, ఆర్ హనుమన్లు, కొరట్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్‌భూపతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఇందల్ వాయి మండలంలోని కొత్త కోరుట్ల సర్పంచ్ రాములు నాయక్ అధ్వర్యంలో వెంగళ్ పాడ్, కేకే తండాలకు చెందిన పలువురు బీఆర్ఎస్, బీజెపి నుండి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కలిసి కట్టుగా పనిచేసి గెలుపె ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్ రెడ్డి, డాక్టర్ జాహుర్, ఇందల్ వాయి మండల పార్టీ అధ్యక్షులు మోత్యారి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, గంగాధర్, గోపి, తదితరులు ఉన్నారు.



భూపతిరెడ్డి సమక్షంలో చేరిక పలువురు

అనుమానిత వ్యక్తులకు లాడ్జీలో రూమ్ ఇవ్వొద్దు

● లాడ్జీ, ఫంక్షన్‌హాళ్లకు వచ్చిన వారి వివరాలు సేకరించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల నియమావళి ప్రకారం లాడ్జీలు, ఫంక్షన్ హాళ్లలో రాజకీయ పార్టీ ప్రచారకర్తలు, అసెంబ్లీ పరిధిలోని ఓటర్లు, వ్యక్తులను 28 సాయంత్రం 4 నుంచి డిసెంబరు ఒకటి ఉదయం 6 వరకు యాజమాన్యాలు అనుమతించొద్దని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. నిజామాబాద్‌లో లాడ్జీల్లో, ఫంక్షన్‌హాల్లో బస చేయడానికి వచ్చిన సరైన కారణాలున్న వ్యక్తుల నుంచి పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత అనుమతి ఇవ్వాలన్నారు. ఏదైనా అనుమానం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారు వచ్చిన సమయం, వెళ్లిన సమయం వివరాలతో రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. లాడ్జీకి రాజకీయ పార్టీల వ్యక్తులు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తులు బస చేయడానికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఉత్తర్వులు పాటించని వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు.

ఎన్నికల నిబంధనలను పాటించాలి

ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా ప్రతి ఒక్కరు పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాసనసభ ఎన్నికలు నిష్పక్షపాతం, స్వేచ్ఛగా, శాంతియుతంగా జరిగేందుకు షరతులతో కూడిన ఏర్పాట్లు పరిశీలిస్తున్నామని కమిషనర్ తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీసు యాక్ట్- 1348 ఎఫ్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు 100 మీ. దూరంలోని నివాసాలు, లాడ్జీలు, ఫంక్షన్ హాళ్ల యజమానులు నిబంధనలు పాటించాలని వెల్లడించారు. ఈ నెల 28 సాయంత్రం 4 నుంచి డిసెంబరు 1 ఉదయం 6 వరకు పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలోని నివాసాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన వ్యక్తులు, బయటి వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందినవారు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలి.